క్లుప్తంగా

11న నీలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పెద్దబరాటంవీధిలో కొలువైన నీలమ్మతల్లి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్టు కమిటీ అధ్యక్షుడు బరాటం సాయిరాజ్, అర్చకులు పెంట కిరణ్‌శర్మ తెలిపారు.

నీరు నిల్వ లేకుండా చూడాలి



సతివాడ వద్ద పొలంలో వర్షపు నీరు

గార: వరి పనాలు, కుప్పలు ఉన్న పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా జాగ్రత్తపడాలని వ్యవసాయాధికారి దుంపల పద్మావతి రైతులకు సూచించారు. నిజామాబాద్, తోనంగి తదితర ప్రాంతాల్లో బుధవారం ఆమె పర్యటించి రైతులతో మాట్లాడారు. సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వలంటీర్ల ద్వారా తడిచిన వరి పనలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు.

వజూఖానా ప్రారంభం



వజూఖానాను ప్రారంభిస్తున్న జేసి నవీన్

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జీటీరోడ్డులో ఉన్న జామియా మసీదులో నూతనంగా నిర్మించిన వజూఖానాను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మసీదు అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. మసీదు అధ్యక్షుడు మహిబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. సుమారు రూ.5 లక్షలతో దీని నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో మసీదు ఉపాధ్యక్షుడు భయ్యాసేత్, సెక్రటరీ అక్బర్ బాషా, జాయింట్ సెక్రటరీ షకూర్ ఖాన్, కోశాధికారి ఉస్మాన్, సభ్యులు డెంటల్ రఫీ, షఫీ, అబ్దుల్, కరీం, మతబ్‌ఖాన్, ఇర్ఫాన్ బాషా, గౌరవ సభ్యులు హాజీ అమీరుల్లా బేగ్, హాజీ సాదికుల్లా, సలీంఖాన్, ఏపీ ఎంఎఫ్‌పీ డైరెక్టర్ ఎం.ఏ.రఫీ, పీఎం 15 పాయింట్స్ సభ్యులు ఎం.ఎ.బేగ్, మీనా మసీదు అధ్యక్షుడు చోటు, చంపా మసీదు సెక్రటరీ ఎం.ఎ.రజాక్ పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సర్టిఫికెట్లు అందుకున్న అభ్యర్థులతో ఆర్టీసీ అధికారులు

శ్రీకాకుళం :శిక్షణ తీసుకున్న డ్రైవర్లు దీన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఏపీఎస్ ఆర్టీసీ శ్రీకాకుళం 1, 2 డిపోల మేనేజర్లు పీబీఎంకే రాజు, కేఆర్ఎస్ శర్మలు అన్నారు.శిక్షణ ముగిసిన బ్యాచ్ సభ్యులకు బుధవారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పద్ధతులతో ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో హెవీ డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న వారు వివిధ శాఖల్లో ఉద్యోగాలు పొందారన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీ జీఎన్ఎస్ శర్మ, డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ వర్మ ఉన్నారు.

రామశేషుకు ఘనంగా నివాళులు



రామశేషు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గార: వైఎస్సార్‌సీపీ నాయకుడు బరాటం రామశేషు మొదటి వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం శ్రీకూర్మంలోని రామశేషు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామశేషు మృతి తీరని లోటని ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణమూర్తి, ఊట అప్పల నాయుడు, రాజు, పల్ల శ్రీనివాసరావు, గుజ్జల అప్పలరాజు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర కోరారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం కార్పొరేషన్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సూర్యప్రకాశరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కిశోర్‌కుమార్, నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులు

బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వక్తలు కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ వర్ధంతిని ప్రభుత్వం, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతజాతికి ఆయన ఎన్నో సేవలందించారని, మేధావిగా, రాజ్యాంగ నిర్మాతగా భారతదేశం భవిష్యత్ గురించి ముందే ఆలోచించగలిగారన్నారు. దళిత, పీడిత వర్గాల ఆశాజ్యోతిగా ఆయన నిలిచారని, చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకై గళమెత్తిన మహనీయుడన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు. పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి మంత్రి ధర్మాన ప్రసాదరావు నివాళులర్పించారు.



రణస్థలం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్ కుమార్



శ్రీకాకుళం రూరల్: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



రణస్థలం: మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.సాయికుమార్



లావేరు: వేణుగోపాలపురంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



శ్రీకాకుళం: ఇందిరా విజ్ఞాన్ భవనంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు



అరసవల్లి: విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్.కృష్ణమూర్తి తదితరులు



శ్రీకాకుళం న్యూకాలనీ: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బోనెల రమేష్, బి.రమేష్, ఆర్.వేణుగోపాల్ తదితరులు



జి.సిగడాం: నిద్దాంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లా బార్ అసోసియేషన్ భవనంలో అంబేడ్కర్‌కు న్యాయవాదుల నివాళులు



శ్రీకాకుళం రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీవో రంగయ్య తదితరులు



ఎచ్చెర్ల క్యాంపస్: అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ వెంకటరావు, సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

మహాకుంభాభిషేకానికి మంత్రి ధర్మానకు ఆహ్వానం

శ్రీకాకుళం కల్చరల్: కొన్నావీధిలోని భీమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల తొమ్మిదో తేదీ నుంచి మూడు రోజులు నిర్వహించే మహాకుంభాభిషేకానికి మంత్రి ధర్మాన ప్రసాదరావును కమిటీ సభ్యులు బుధవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని సత్కరించారు. కార్తీక మాసంలో నిర్వహించే ఈ క్రతువు కారణంగా అందరికీ శుభాలు కలుగుతాయని మంత్రి ధర్మానకు కమిటీ సభ్యులు వివరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, కాశీక్షేత్రాన్ని తలపించే విధంగా మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఆధునిక జీవన విధానంలో ఆధ్యాత్మిక భావన వ్యాప్తి ఎంతో అవసరమని ధర్మాన అన్నారు. కార్యక్రమంలో అరసవల్లి ట్రస్టు బోర్డు సభ్యులు మండవిల్లి రవి, అర్చకులు గౌరీ శంకరశాస్త్రి, భీమేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు అనంత కృష్ణ, సాయి కృష్ణ, శివసాయి, వెంకటరమణ, లక్ష్మణరావు, మౌళి పాల్గొన్నారు.



మంత్రి ధర్మానకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

తుఫాన్ బాధితులకు రెడ్‌క్రాస్ సాయం

శ్రీకాకుళం కల్చరల్: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులు, పూరిళ్లలో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ బుధవారం సాయం అందించింది. గార మండలంలోని గార, ఆరంగిపేట, జల్లువలస, కుమ్మరిపేట, పూసర్లపాడు, బూరవెల్లి తదితర గ్రామాల్లోని 30 కుటుంబాలకు టార్పాలిన్లను గార సర్పంచ్ మార్పు అవినాష్ చేతుల మీదుగా అందజేశామని రెడ్‌క్రాస్ సభ్యుడు కె.సత్యనారాయణ తెలిపారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ.. కొంత మంది రైతులు ఆరుబయట ఉన్న పంట తడిచిపోకుండా కొంతమేరకైన ఊరట కలిగించేందుకు టార్పాలిన్లను సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో జి.పవన్ కుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.



పూరింట్లో ఉంటున్న వారికి టార్పాలిన్ అందజేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కులగణనకు సహకరించాలి

రణస్థలం: ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లతో కులగణన సర్వే చేస్తున్నామని, దీనికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో వ్యక్తుల వివరాలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, నివాస స్థితిగతులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం వంటి వాటిపై సర్వే జరుగుతుందన్నారు. నివాసం ఉంటున్న ఇళ్ల విస్తీర్ణం, భూముల వివరాలతోపాటు ముఖ్యంగా కులం, ఉపకులం వివరాలు నమోదు చేస్తారన్నారు. మండల ప్రత్యేక అహ్వానితులు పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రమణమూర్తి

లలితాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజలు అందుకుంటున్న అమ్మవారు

ఎచ్చెర్ల: మండలంలోని దోమాంలో ఉన్న లలితాదేవి అమ్మారికి బుధవారం ప్రత్యేక, కుంకుమ పూజలు చేశారు. దేవీ ఆశ్రమం అర్చకులు, వంశీకుమార్, ఆలయ ధర్మకర్త నరసింగారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలి



క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న చౌదరి పురుషోత్తమనాయుడు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటి పతకాలతో తిరిగి రావాలని జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ చీఫ్ ప్యాట్రన్ చౌదరి పురుషోత్తమనాయుడు పిలుపునిచ్చారు. తిరుపతి వేదికగా ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ 42వ ఏపీ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్స్–22023 పోటీల్లో పాల్గొనే జిల్లా మాస్టర్స్ అథ్లెట్స్‌కు బుధవారం స్పోర్ట్ కిట్, క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఆ సంఘ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి నారాయణరావు, కార్యదర్శి పాలకొండ అప్పారావు, ముఖ్య ప్రతినిధులు చల్లా జగదీష్, భాగ్యలక్ష్మి, యశోద, ఎల్‌వి ప్రసాద్, జ్యోతిలక్ష్మి, ఆనంద్, శ్రీనివాస్, సుధాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్



రణస్థలం: కోటపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పిన్నింటి సాయికుమార్



జి.సిగడాం: నిద్దాంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని కోటపాలెం పంచాయతీలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను ప్రదర్శించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు జేసీఎస్ ఇన్‌చార్జ్ చిల్ల వెంకట రెడ్డి, కోటపాలెం సర్పంచ్ గొర్లె జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నిద్దాంలో..

జి.సిగడాం: మండలంలోని నిద్దాం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలన వివరించారు. పీఏసీఎస్ చైర్మన్లు ఎర్నేన ప్రకాశరావు, మీసాల రాంబాబు, వైస్ చైర్మన్ తోలేటి వెంకటరావు, సర్పంచ్ నల్లి తవిటినాయుడు, టంకాల రామకృష్ణ, పున్నాన అక్కలనాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ఆరాట్టు బ్రహ్మోత్సవాలు



ధ్వజారోహణ చేస్తున్న దృశ్యం



కలశాలకు పూజలు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి ఆరాట్టు బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా బుధవారం ప్రారంభమయ్యాయి. అర్చకులు దేవరకొండ శంకరనారాయణ శర్మ, కిరణ్‌శర్మ, మణిశర్మల నేతృత్వంలో ముందుగా గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం అంకురారోపణ నిర్వహించారు. సువర్ణ ధ్వజ ప్రతిష్టాపన అనంతరం శతకలశారాధన, మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, దివ్య కలశాలతో భక్తులు ఆలయ ప్రాకార ప్రదక్షిణలు చేశారు.

ఆలయ కమిటీ అధ్యక్షుడు రెడ్డి చిరంజీవులు స్వామి నగలను అర్చకులకు అందించగా.. మూలవిరాట్‌కు అలంకరణ చేశారు. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకున్నారు. దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి దానేటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన



ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో పొలాల్లో చేరిన నీరు వర్షం



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ సురేష్



ఎచ్చెర్ల క్యాంపస్: భగీరథపురంలో వరి పనల్లోకి చేరిన నీరు



లావేరు: లింగాలవలసలో నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పలనాయుడు



జి.సిగడాం: ఎస్‌పీఆర్‌పురంలో వరి చేనును ఒడ్డుకు చేర్చుతున్న రైతు



జి.సిగడాం: మెట్టవలసలో వరి పనలపై చేరిన వర్షంనీరు

ఆరుగాలం కష్టపడిన రైతన్నకు చివరికి బాధలు తప్పడం లేదు. తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జోరు వాన బుధవారం కురిసింది. వర్షం ప్రభావానికి వరి పంటలతో పాటు అపరాలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుంది. చాలా గ్రామాల్లో వరి కోతలు పూర్తికావడంతో రైతులు పంట పొలాల్లోనే వరి కుప్పలుగా పెట్టుకున్నారు. మరో ఐదు రోజుల్లో వరి నూర్పిడి యంత్రాలతో ధాన్యాన్ని ఇంటికి చేర్చే పనిలో నిమగ్నం కాగా అకాల వర్షం అన్నదాతకు నష్టానికి గురి చేసింది.

– సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: సీతంవలంలో మునిగిన వరి పంట

సంక్షేమ పథకాలపై అవగాహన

రణస్థలం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన ఉండాలని కేంద్ర జేఎల్‌డీ అధికారి అనూరాధ తెలిపారు. మండలంలోని కొండములగాం గ్రామంలో వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న 17 సంక్షేమ పథకాలను వివరించారు. విజయనగరం జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎస్.ఈశ్వరరావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, స్థానిక సర్పంచ్ గొర్లె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.